# PHYSICS — PRACTICE TEST - 1

**1. తాజా కోడిగుడ్డు వర్షపు నీటిలో మునుగుతుంది. కానీ, సెలైన్ నీటిలో తేలుతుంది. కారణం?**
1) సెలైన్ నీటి యొక్క తలతన్యత వర్షపు నీటికంటే తక్కువ
2) సెలైన్ నీటి యొక్క తలతన్యత వర్షపు నీటికంటే ఎక్కువ
3) సెలైన్ నీటి యొక్క సాంద్రత వర్షపు నీటి సాంద్రత కంటే ఎక్కువ
4) ఏదీకాదు

**2. పిల్లన గ్రోవి, ఈల అనేవి ధ్వనికి చెందిన ఈ అంశానికి సంబంధించినవి?**
1) అనునాదం  2) స్థాయి
3) డాప్లర్ ప్రభావం  4) నాదగుణం

**3. సముద్రాల లోతును కనుగొనే సోనార్ పద్ధతిలో ఇమిడియున్న సూత్రం?**
1) ధ్వని పరావర్తనం
2) ధ్వని బహుళ పరావర్తనం
3) ధ్వని వ్యతిరేకరణం
4) ధ్వని వివర్తనం

**4. ఒక మోటార్ సైకిల్ ఎ నుండి బికి 60 కి.మీ./గం. వేగంతో ప్రాయణించింది. అది తిరిగి బి నుండి ఎ కి 50 కి.మీ./గం. వేగంతో తిరుగి ప్రయాణించగా ఆ మోటారు సైకిల్ యొక్క సరాసరి వేగమెంత?**
1) 50 కి.మీ / గం.  2) 45 కి.మీ./గం.
3) 55 కి.మీ /గం.  4) 60 కి.మీ./గం.

**5. దీర్ఘదృష్టితో బాధపడుతున్న వ్యక్తి ఉపశమనం కోసం ఈ కటకాన్ని ఉపయోగించాలి?**
1) పుటాకారక కటకం  2) స్థూపాకార కటకం
3) కుంబాకార కటకం  4) ద్విపుటాకార కటకం

**6. కంపన పరిమితిని రెండు రెట్లు పెంచిన, ధ్వని తీవ్రత ఎన్ని రెట్లు అగును?**
1) 4  2) 8
3) 16  4) 6

**7. చంద్రునిపై వాతావరణం లేదు కారణం?**
1) భూమి నుంచి చాలా దూరంలో నుండుట
2) ఉపరితలం పూర్తిగా రాళ్ళతో కూడికొని యుండుట
3) భూమికి ఉపగ్రహం అయినందున
4) అక్కడ జనాభా లేనందున

**8. ఈ క్రింది వానిలో ప్రాథమిక రంగు కానిదేది?**
1) ఎరుపు  2) నీలం
3) ఆకుపచ్చ  4) పసుపు

**9. కంటి శస్త్ర చికిత్సలో ఉపయోగించేవి?**
1) పరారుణ కిరణాలు  2) ఎక్స్-కిరణాలు
3) లేజర్ కిరణాలు  4) అతినీలాలోహిత కిరణాలు

**10. ఒక వస్తువు యొక్క ద్రవ్యరాశి 5 కిలోగ్రామ్‌లు, ఆ వస్తువు యొక్క త్వరణం 4.6 మీ/సె$^2$ అయిన ప్రయోగించిన బలం?**
1) 23 న్యూటన్‌లు  2) 2.3 న్యూటన్‌లు
3) 230 న్యూటన్‌లు  4) ఏదీకాదు

**11. సంపూర్ణాంతర పరావర్తనం జరగాలి అంటే**
1) కాంతి సాంద్రతర యానకం నుండి సాంద్రతర యానకంలోకి ప్రయాణించాలి
2) కాంతి సాంద్రతర యానకం నుండి విరళ యానకంలోకి ప్రాయణించాలి
3) కాంతి సాంద్రతర యానకం నుండి విరళ యానకంలోకి ప్రయాణించాలి. మరియు సందిగ్ధ కోణం విలువ పరావర్తన కోణం విలువ కంటే తక్కువ ఉండాలి
4) కాంతి సాంద్రతర యానకం నుండి విరళ యానకంలోకి ప్రయాణించాలి మరియు సందిగ్ధ కోణం విలువ పరావర్తన కోణం విలువ కంటే ఎక్కువ ఉండాలి

**12. భవనాలపై నుండి విమానం దగ్గరగా ప్రయాణిస్తే కొన్ని సందర్భాలలో కిటికీలు కంపించడం అనేది ధ్వనికి సంబంధించిన ఈ ధర్మానికి చెందుతుంది.**
1) ధ్వని వ్యతికరణం  2) ధ్వని పరావర్తనం
3) ధ్వని తీవ్రత  4) అనునాదం

**13. ఈ క్రింది వానిలో ధ్వని పరావర్తనానికి సంబంధించిన అంశం ఏది?**
1) సోనార్ పద్ధతి
2) సముద్రాల లోతు
3) గబ్బిలాలు సంచరించుట 4) పైవన్నియూ

**14. ఆప్టికల్ ఫైబర్ (దృశ్యాతంతపు) అనేది కాంతికి సంబంధించిన ఈ ధర్మానికి చెందినది**
1) కాంతి విక్షేపణం (విశ్లేషణం)
2) కాంతి సంపూర్ణాంతర పరావర్తనం
3) కాంతి వక్రీభవనం
4) కాంతి ధృవణం

**15. విమానాలను ప్రత్యేక నిర్దిష్ట ఆకారంలో తయారు చేయుటకు గల కారణం?**
1) అవి సులభంగా పైకి ఎగరగలిగేందుకు
2) వాయు పీడనం తగ్గించుటకు
3) గాలి ఘర్షణను నివారించేందుకు
4) వాయు పీడనాన్ని పెంచేందుకు

**పొడవు ప్రమాణాలు**

| | | |
|---|---|---|
| 1. | 12 అంగుళాలు | 1 అడుగు /0.30480 మీ. |
| 2. | 3 అడుగులు | 1 గజం |
| 3. | 1 మైలు | 1760 గజాలు |
| 4. | 1 అంగుళం | 2.54 సెం.మీ. |
| 5. | 6 అడుగులు | 1 పాథమ్ |
| 6. | 1 నాటికల్ మైల్ | 1.852 కి.మీ. |
| 7. | 1 ఆస్ట్రానామికల్ యూనిట్ | $1.495 \times 10^{11}$ మీ. |
| 8. | 1 కాంతి సంవత్సరం | $9.46 \times 10^{15}$ మీ. <br> 48612 ఎ.యు. |

**16. ఒక వ్యక్తి ఇసుక నేలపై కంటే సిమెంట్ నేలపై దూకినప్పుడు ఎక్కువ దెబ్బతగులుతుంది. కారణం?**
1) ప్రచోదనం తక్కువగా నుండుట వల్ల
2) ప్రచోదనం ఎక్కువగా నుండుట వల్ల
3) సిమెంట్ నేలపై వేగంగా దూకుట
4) ఏదీకాదు

**17. ఒక మనిషి యొక్క పూర్తి ప్రతిబింబాన్ని సమతల దర్పణంలో పూర్తిగా చూడాలి అంటే దర్పణం పొడవు**
1) మనిషి పొడవుకు రెట్టింపు ఉండాలి
2) మనిషి పొడవులో సగం ఉండాలి
3) మనిషి పొడవులో 4వ వంతు ఉండాలి
4) పైవేవికావు

**18. ఒక వస్తువు యొక్క భారం ఈ ప్రదేశంలో కనిష్ఠంగా ఉంటుంది?**
1) భూకేంద్రకం వద్ద 2) ధృవాల వద్ద
3) భూమధ్యరేఖ వద్ద
4) పై అన్ని ప్రదేశాలలోనూ సమానంగా ఉంటుంది

**19. తేనెపట్టు నందు తేనె ఇమిడి ఉన్న సూత్రం.**
1) అసంజన బలం 2) అభికేంద్రబలం
3) కేశనాళికీయత 4) అపకేంద్ర బలం

**20. రెండు భవనాల మధ్య దూరంను కనుగొనుటకు ఉపయోగించే ధ్వని అనువర్తనం?**
1) ధ్వని పరావర్తనం 2) ధ్వని వ్యతికరణం
3) ధ్వని స్థాయిత్వం 4) ఏదీకాదు

**21. బాగా కాల్చబడిన లోహపు గుండును నీటిలో ఉంచిన ఎడల**
1) దగ్గరగా, నల్లగా కన్పిస్తుంది
2) దూరంగా, నల్లగా కన్పిస్తుంది
3) దగ్గరగా,మెరిసేటట్లు కన్పిస్తుంది
4) దూరంగా, మెరిసేటట్లు కన్పిస్తుంది

**22. వాయువులలో సాంద్రత పెరిగిన యెడల ధ్వనివేగం?**
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మారదు 4) సంబంధం లేదు

**23. ధ్వని పౌనఃపున్యానికి ప్రమాణం**
1) డెసిబుల్ 2) హెర్జ్
3) ల్యూమెన్ 4) సైకిల్స్

**24. కంటిలోని రెటీనా పొర కెమరాలోని దీనిని పోలి ఉంటుంది.**
1) షట్టర్ 2) కటకం
3) ఫిల్మ్ 4) ఫ్లాష్

**25. ఒక మనిషి భూమి చుట్టూ కృత్రిమ ఉపగ్రహాలలో తిరుగుతూ ఉంటే**
1) అతని ద్రవ్యరాశి పెరుగుతుంది భారం మారదు
2) అతని ద్రవ్యరాశి తగ్గుతుంది భారం మారదు
3) ద్రవ్యరాశిలో ఎటువంటి మార్పుండదు భారం శూన్యం
4) ద్రవ్యరాశి శూన్యం భారంలో ఎటువంటి మార్పుండదు

**26. ఈ ఉష్ణోగ్రత వద్ద నీరు గరిష్ఠ సాంద్రతను మరియు తక్కువ ఘనపరిమాణాన్ని కల్గి యుంటుంది?**
1) $-4^0c$ 2) $4^0c$
3) $4^0k$ 4) $0^0c$

**27. ఆకాశంలోని నక్షత్రాలు మిణుకు మిణుకు మనుట అనేది కాంతి యొక్క ఈ ధర్మానికి ఉదాహరణ**
1) కాంతి పరావర్తనం 2) కాంతి పరిక్షేపణం
3) కాంతి వక్రీభవనం
4) కాంతి సంపూర్ణాంతర పరావర్తనం

**28. ఒక కృత్రిమ ఉపగ్రహం భూమి చుట్టూ పరిభ్రమిస్తున్న యడల దానికి కావలసిన అభికేంద్రబలంను సమకూర్చేది?**
1) అసంసంజన బలాలు
2) సంసంజన బలాలు
3) భూమి, ఉపగ్రహానికి మధ్య ఉండే విశ్వగురుత్వాకర్షణ బలాలు
4) గురుత్వాకర్షణ బలాలు

**29. ఒక వస్తువును ద్రవ్యరాశి భూమిపై 60 కి.గ్రా.లు.అయితే చంద్రునిపై ఆ వస్తువు యొక్క ద్రవ్యరాశి ఎంత?**
1) 10 కి.గ్రా. 2) ఎక్కువగా ఉండును
3) తక్కువగా ఉండును 4) అంతే ఉండును

**30. ఇంద్రధనస్సు అనేది కాంతి యొక్క ఈ ధర్మానికి చెందిన అంశం?**
1) కాంతి విక్షేపణం (విశ్లేషణం)
2) కాంతి వ్యతికరణం
3) కాంతి సంపూర్ణాంతర పరావర్తనం
4) 1 మరియు 3

**31. మోటారు వాహనాలలో వెనుక నుంచి వస్తున్న వాహనాల రాకను గుర్తించేందుకు డ్రైవర్ల ప్రక్కన ఈ దర్పాణాన్ని అమర్చుతారు?**
1) పుటాకార 2) కుంబాకార దర్పణం
3) స్థూపాకార దర్పణం 4) ఏదీకాదు

**32. నీటిలో డిటర్జెంట్‌లను కలుపుట ద్వారా బట్టన నుండి మురికిని సులభంగా తొలగించవచ్చు.**
1) డిటర్జంటులు నీటి యొక్క తలతన్యతను పెంచగల్గుట
2) డిటర్జంటులు నీటి యొక్క తలతన్యతను తగ్గించుట
3) నీటి యొక్క కాఠిన్యత మారకుండా ఉండుటట్లు చేయుట
4) నీటి యొక్క కాఠిన్యత పెంచుట

**33. రాళ్ళను కలిగియున్న బోటు స్విమ్మింగ్ పూల్‌లో కొంత వరకు మునిగియుండడం జరిగింది. ఈ రాళ్ళను నీళ్ళలో పడవేస్తే నీటి మట్టం?**

1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తరువాత తగ్గుతుంది
4) ఎటువంటి మార్పు వుండదు

**34. ప్రయోగశాలలో రక్త కణాల వంటి సూక్ష్మ నిర్మాణాలను అధ్యయనం చేసేందుకు ఉపయోగించే దృక్ సాదనం?**
1) సరళ సూక్ష్మదర్శిని 2) సంయుక్త సూక్ష్మదర్శిని
3) బయోస్కోప్ 4) పెరిస్కోప్

**35. వర్షం వెలిసిన తరువాత సూర్యుడు ప్రకాశవంతంగా కన్పించిన యెడల ఆకాశంలో ఒక భాగంలో ఎన్ని ఇంద్రధనస్సులు ఏర్పడతాయి**
1) 3 2) 2
3) 1 4) 4

**36. కాస్మిక్ కిరణాలు ఈ విధంగా ఏర్పడతాయి?**
1) కేంద్రక విచ్ఛిత్తి
2) భారకేంద్రాలను తాడనం చెందించుట వలన
3) సూర్య సౌర బాహ్య వ్యవస్థ నుండి
4) కేంద్రక సంలీనం ద్వారా

**37. అయస్కాంతము ఈ ఉష్ణోగ్రత వద్ద అనయస్కాంతముగా మారుతుంది.**
1) క్యూరీ ఉష్ణోగ్రత 2) పరమ ఉష్ణోగ్రత
3) సాధారణ ఉష్ణోగ్రత 4) ఏదీకాదు

**38. ఈ క్రింది వానిలో ఫెర్రో అయస్కాంత పదార్థము కానిది ఏది?**
1) డిస్ప్రోరియం 2) గెడలోరియం
3) కోబాల్ట్ 4) ఏదీకాదు

**39. క్రోమియం అనేది ఏ అయస్కాంత పదార్థం?**
1) దయా అయస్కాంత పదార్థము
2) పారా అయస్కాంత పదార్థము
3) ఫెర్రో అయస్కాంత పదార్థము 4) పైవన్నియూ

**40. శూన్యంలో కాంతి వేగమెంత?**
1) $3\times10^{10}$ సెం.మీ./సె. 2) $3\times10^{8}$ మీ/సె
3) $3\times10^{5}$ కి.మీ/సె. 4) పైవన్నీ

**41. ఈ క్రింది వానిలో ఏ సిద్ధాంతం ప్రకారం ఫోటాన్ శక్తి క్వాంటమ్ రూపంలో ఉంటుంది?**
1) కాంతి-కణ సిద్ధాంతం 2) కాంతి సిద్ధాంతం
3) తరంగ సిద్ధాంతం 4) పైవన్నియూ

**42. సమత్వరణంలో ప్రయాణిస్తూయున్న వాహనంలో కూర్చున్న మనిషి ఒక రాయిని నిటారుగా పైకివిసిరితే ఆరాయి ఎక్కడ పడుతుంది?**
1) అతని నెత్తి మీద 2) ఆ వాహనం ముందు
3) ఆ వాహనం వెనుక
4) ఎక్కడ పడుతుందనేది వేగంపై ఆధారపడి యుంటుంది

**43. కృత్రిమ ఉపగ్రహాలలోని లఘులోలకం యొక్క ఆవర్తన కాలం?**
1) అనంతం 2) శూన్యం
3) 10 సెకెనులు 4) స్థిరంగా వుంటుంది

**44. డాక్యుమెంట్ యొక్క నాణ్యతను గుర్తించేందుకు తోడ్పడే కిరణాలు?**
1) ఎక్స్-కిరణాలు 2) పరారుణ కిరణాలు
3) అతినీలలోహిత కిరణాలు
4) గామా కిరణాలు

**45. ఒక పుటాకార కటకంను తక్కువ వక్రీభవనం గల ద్రవంతో ముంచిన అది........**
1) పుటాకార కటకం వలె ప్రవర్తిస్తుంది
2) కుంభాకార కటకం వలె ప్రవర్తిస్తుంది
3) సామాన్య గాజు పలక వలె ప్రవర్తిస్తుంది
4) చెప్పలేము

**46. దుమ్ము, దూళి, పొగమంచు గుండా ఫోటోలను తీయడానికి ఈ కిరణాలను ఉపయోగిస్తారు.**
1) అతినీలలోహిత 2) లేజర్
3) పరారుణ 4) ఎక్స్-కిరణాలు

**47. కంటిలో ఉండే కటకం**
1) కుంబాకార కటకం 2) పుటాకార కటకం
3) ద్విపుటాకార కటకం 4) ద్వికుంబాకార కటకం

**48. ఛాయలు, గ్రహణాలు ఏర్పడుట కాంతి ఈ ధర్మానికి చెందినది.**
1) వక్రీభవనం 2) సంపూర్ణాంతర పరావర్తనం
3) కాంతి వివర్తనం
4) ఋజుమార్గంలో ప్రయాణించుట

**49. ధ్వనుల యొక్క పౌన:పున్యం పెరిగితే స్థాయిత్వం?**
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) సంబంధం లేదు 4) పెరగవచ్చు

**50. చుట్టబడ్డ స్ప్రింగ్‌లోనూ, గాలిలోనూ ఏర్పడే తరంగాలు?**
1) అనుదైర్ఘ్య తరంగాలు 2) తిర్యక్ తరంగాలు
3) స్థావర తరంగాలు 4) ఏదీకాదు

**51. నీటిలో ఏర్పడే తరంగాలు ఈ తరహాకు చెందనవి?**
1) అనుదైర్ఘ్య తరంగం 2 తిర్యక్ తరంగం
3) స్థావర తరంగం 4) పైవేవీకావు

**52. కుంభాకార దర్పణంలో ఈ రకమైన కాంతి కిరణ పుంజం ఏర్పడుతుంది?**
1) సమాంతరం 2) వికేంద్రీకరణ
3) కేంద్రీకరణ 4) ఏదీకాదు

**53. అతి ప్రకాశవంతమైన నక్షత్రం**
1) కోనాపస్ 2) సిరస్
3) ఆంట్రాస్ 4) సెంటారియా

**54. వజ్రం ప్రకాశవంతంగా కన్పించుటకు గల కారణం?**
1) అధిక సందిగ్ధకోణం, అధిక వక్రీభవన గుణకం
2) అల్ప సందిగ్ధకోణం, అల్ప వక్రీభవన గుణకం
3) అల్ప సందిగ్ధకోణం, అధిక వక్రీభవన గుణకం
4) అధిక సందిగ్ధకోణం, అల్ప వక్రీభవన గుణకం

**55. డాప్లర్ ఫలిత సూత్రానికి సంబంధించిన అంశం?**
1) నక్షత్రాల నుండి వచ్చే కాంతిని విశ్లేషించుట
2) విమానాల దూరాన్ని కనుగొనుట
3) జలాంతర్గాముల చలనాన్ని కనుగొనుట
4) పైవన్నియు

**56. ఉష్ణానికి సి.జి.ఎస్. పద్ధతిలో ప్రమాణము?**
1) కెలోరీ 2) జౌల్
3) డిగ్రీ 4) కెల్విన్

**57. త్రీడైమన్షనల్ పిక్చర్‌ను దీని ద్వారా స్పష్టంగా చూడవచ్చును.**
1) కెమెరా 2) ఎపిడోస్కోప్
3) బైనాక్యులర్ 4) స్టీరియోస్కోప్

**58. అత్యధిక వక్రీభవన గుణకం కలిగిన పదార్థం?**
1) ఫ్లైట్ 2) గాజు
3) క్వార్జ్ 4) వజ్రం

**59. శూన్యంలో ఎరుపు, ఆకుపచ్చ రంగుల వేగాలు**
1) ఎరుపు రంగు వేగం ఆకుపచ్చకంటే ఎక్కువ
2) ఎరుపు రంగు వేగం కంటే ఆకుపచ్చరంగు వేగం ఎక్కువ
3) నీటి వేగాలు శూన్యం
4) రెండింటి వేగాలు సమానం

**60. సోలార్ కుక్కర్‌లో ఉపయోగించేది దర్పణం?**
1) కుంభాకార దర్పణం 2) పుటాకార దర్పణం
3) సమతల దర్పణం 4) ఏదీకాదు

**61. ఒక వ్యక్తి ఒక వస్తువును స్పష్టంగా చూడాలంటే కంటి నుంచి ఉండాల్సిన దూరం**
1) 30 సెం.మీ. 2) 25 సెం.మీ.
3) 20 సెం.మీ. 4) 22 సెం.మీ.

**62. సినిమా తెరపై సజీవ చిత్రాలను చూస్తున్న అనుభూతి కల్గుటకు గల కారణం**
1) సినిమా ప్రొజెక్టర్ సృష్టించిన కాంతి తరంగాల తరంగదైర్ఘ్యం ఎక్కువగా నుండుట
2) సినిమా ప్రొజెక్టర్ సృష్టించిన కాంతి తరంగాల తరంగదైర్ఘ్యం తక్కువగా నుండుట
3) సినిమా ప్రొజెక్టర్ సెకనుకు 16కంటే తక్కువ చిత్రాలను సృష్టించుట
4) సినిమా చూస్తున్నప్పుడు సినిమా తెరపై ప్రొజెక్టర్ ద్వారా సెకనుకు 16 కంటే తక్కువ చిత్రాలను సృష్టించుట

**63. దూరదర్శనుల ఆవర్తన సామర్థ్యం అనేది ఈ అంశంపై ఆధారపడి యుంటుంది.**
1) ఉపయోగించే కటకాల పరిమాణం
2) కటకాల నాభ్యాంతరాలపై
3) కటకాల సామర్థ్యం
4) కటకాల మధ్య దూరం

**64. వెలుతురుకు విద్యుదయస్కాంత స్వభావం ఉందని కనుగొన్నదెవరు?**
1) మాక్స్‌ప్లాంక్ 2) న్యూటన్
3) థామస్ యంగ్ 4) మాక్స్‌వెల్

**65. ఒక వస్తువు యొక్క భారం చంద్రునిపై 7 కేజీలు యుండగా భూమిపై ఆ వస్తువు భారం ఎంత ఉంటుంది?**
1) శూన్యం 2) 49 కేజీలు
3) 7 కేజీలు 4) 42కేజీలు

**66. భారమితిలో పాదరసమట్టం నిలకడగా ఉంటే అది**
1) తుఫాన్‌కు సూచన
2) నిలకడైన వాతావరణానికి సూచన
3) వర్షపాతానికి సూచన
4) పైవన్నియూ

**67. ఒక పడవ నీటిపై తేలియాడి యుంటే**
1) ఆ పడవ తొలగించే నీటి భారం పడవ భారానికి సమానం
2) ఆ పడవ తొలగించే నీటి భారం పడవ భారం కంటే తక్కువ
3) ఆ పడవ తొలగించే నీటి భారం పడవ భారం కంటే తక్కువ
4) ఆ పడవ అసలు నీటినే తొలగించదు

**ప్రపంచ దేశాలు- అణుపాటవ పరీక్షలు**

| | దేశం | సం॥ | ప్రదేశం పేరు |
|---|---|---|---|
| 1. | అమెరికా | 1945 | నెవెడ |
| 2. | రష్యా | 1949 | సైబీరియా |
| 3. | యూకె | 1952 | భూగర్భ |
| 4. | ఫ్రాన్స్ | 1960 | భూగర్భ |
| 5. | చైనా | 1964 | గోబి ఎడారి |
| 6. | ఇజ్రాయిల్ | 1969 | భూగర్భ |
| 7. | భారత్ | 1974 | పోక్రాన్ |
| 8. | పాకిస్థాన్ | 1998 | చాఘయ్ |
| 9. | ఉ.కొరియా | 2006 | కిల్జి |
| | | 2009 | |
| | | 2013 | |
| 10. | ఇరాన్ | 2012 | భూగర్భ |

**68. పరావలయ మార్గంనందు ప్రయాణించే బాంబు విస్ఫోటనం చెందిన యడల దాని ద్రవ్యరాశి కేంద్రం ఏ మార్గంలో ప్రయాణిస్తుంది?**
1) దీర్ఘ వృత్తాకార మార్గం 2) సరళరేఖ మార్గం
3) పరావలయ మార్గం 4) వృత్తాకార మార్గం

**69. విమాన ఎగురటకు సంబంధించిన అంశం**
1) విమానం రెక్కలపై గల అథోపీడనం కంటే ఊర్ధ్వపీడనం తక్కువగానుండుట
2) విమానం రెక్కలపై గల అథో పీడనం కంటే ఊర్ధ్వ పీడనం ఎక్కువగా నుండుట
3) గాలి యొక్క ఊర్ధ్వ పీడన ధర్మం
4) విమానం రెక్కలపై గల గాలికంటే క్రిందగల గాలి యొక్క లేచిపోవడం తక్కువగా యుండుట

**70. తుఫాన్ సందర్భాలలో పూరిఇండ్లపై కప్పులు పైకి లేచిపోవడం జరుగుతుంది దీనికి సంబంధించిన నియమం**
1) పాస్కల్ నియమము 2) న్యూటన్ గమననియమము
3) బెర్నౌలి నియమం 4) ఆర్కమెడీస్ సూత్రం

**71. వర్షపు బిందువు గుండ్రంగా నుండుటకు గల కారణం**
1) స్నిగ్ధత ధర్మం 2) వాతావరణ పీడనం
3) గురుత్వాకర్షణ బలం 4) తలతన్యత ధర్మం

**72. ఒక వస్తువు యొక్క భారం ఈ ప్రదేశంలో గరిష్టంగా ఉంటుంది?**
1) భూమధ్యరేఖ వద్ద 2) భూకేంద్రం వద్ద
3) ధృవాల వద్ద 4) ఏదీకాదు

**73. విమానం రెక్కలు పనిచేయుటలో ఇమిడియున్న సూత్రం?**
1) బాయిల్స్ నియమము 2) పాస్కల్ నియమము
3) ఆర్కిమెడీస్ 4) బెర్నౌలీ నియమము

**74. ఒక బంతి నీటిపై తేలియాడుతుంది. కానీ ఆ బంతిని నీటి సాంద్రత కంటే చాలా తక్కువ సాంద్రత కల్గిన ద్రవంలో ముంచితే**
1) బంతి మునిగిపోతుంది
2) ఎక్కువ భాగం తేలియాడుతుంది
3) మొదట మునిగి తరువాత తేలుతుంది
4) మొదట తేలి తరువాత మునుగుతుంది

**75. వాతావరణ పొడిగా నున్న రోజులలో తడిగానున్న దుస్తులు తొందరగా ఆరుతాయి కారణం?**
1) పొడిగాలిలో తేమ శాతం తక్కువగా నుండుట
2) పొగిగాలి తొందరగా తేమను గ్రహిస్తుంది
3) పొడిగాలిలో ఉన్న అధిక ఉష్ణోగ్రత వల్ల తొందరగా తేమ ఆవిరైపోతుంది
4) ఏదీకాదు

**76. ప్రమాణ ఘణపరిమాణం గల్గిన గాలిలో గల నీటి ఆవిరి పరిమాణం**
1) తారతమ్య ఆర్ధ్రత 2) అబ్సల్యూట్ హ్యూమిడిటీ
3) సాపేక్ష ఆర్ధ్రత 4) ఏదీకాదు

**77. భూమి వ్యాసం గుండా ఒక రంధ్రంను చేసి దానిలో ఒక బంతిని వేసిన అది?**
1) తిరిగి పైకి వస్తుంది 2) క్రిందికి వస్తుంది
3) భూ కేంద్రం వద్దే ఆగిపోతుంది
4) సరళహరాత్మక చలనం చేస్తుంది

**78. సాధారణ లోలక గడియారాలు వేసవి కాలంలో చూపించే కాలాలలో తేడా యుండుటకు కారణం?**
1) ఉష్ణోగ్రతతో పాటు లోలకం యొక్క పొడవు పెరిగి కాల వ్యవధి పెరుగుతుంది
2) ఉష్ణోగ్రతతో పాటు లోలకం యొక్క పొడవు తగ్గి కాల వ్యవధి తగ్గుతుంది
3) ఉష్ణోగ్రతతో పాటు లోలకం యొక్క పొడవు పెరిగి కాలవ్యవధి తగ్గుతుది
4) ఏదీకాదు

**79. దోమగుడ్లు మురికి నీటిపై తేలియాడుటకు గల కారణం?**
1) స్నిగ్ధత ధర్మం 2) తలతన్యత ధర్మం
3) కేశనాళికీయత ధర్మం 4) పీడనం ధర్మం

**80. అద్దుడు కాగితం సిరాను పీల్చుకుంటుంది అది దీనికి సంబంధించినది?**
1) స్నిగ్ధత 2) కేశనాళికీయత
3) వ్యాపనం 4) తలతన్యత

**81. ఆటోమొబైల్స్‌లో ఉపయోగించే హైడ్రాలిక్స్ ఈ సూత్రానికి సంబంధించినది?**
1) ఆర్కిమెడీస్ సూత్రం 2) బెర్నలీ సూత్రం
3) న్యూటన్ గమననియమము
4) పాస్కల్ నియమం

**82. ఒక వస్తువు యొక్క ద్రవ్యరాశి ఈ ప్రదేశంలో గరిష్ఠంగా యుంటుంది?**
1) చంద్రుని వద్ద 2) భూ కేంద్రంవద్ద
3) ధృవాల వద్ద
4) ద్రవ్యరాశి ప్రదేశాన్ని బట్టి మారదు

**83. తడి గాలిలో ధ్వని వేగం పొడిగాలిలో కంటే**
1) తక్కువ 2) ఎక్కువ
3) సమానం 4) ఏదీకాదు

**84. ఈ క్రింది వానిలో ఏ సందర్భంలో ధ్వనివేగం ఎక్కువగా యుంటుంది?**
1) $0^0$C ఉష్ణోగ్రత వద్ద పొడి గాలిలో
2) $0^0$C ఉష్ణోగ్రత వద్ద తడి గాలిలో
3) $30^0$C ఉష్ణోగ్రత వద్ద తడిగాలిలో
4) $30^0$C ఉష్ణోగ్రత వద్ద పొడిగాలిలో

**85. ఒక విమానం సూపర్ సోనిక్ వేగంతో ప్రయాణిస్తే వెలువడే తరంగాలు?**
1) బౌ తరంగాలు 2) తిర్యక్ తరంగాలు
3) షాక్ తరంగాలు 4) ఏదీకాదు

**86. మానవుడు సెకనుకు వినగల్గే విస్పందనాల సంఖ్య?**
1) 10 2) 20
3) 15 4) 25

**87. భూకక్ష్యలో పరిభ్రమిస్తున్న స్పేస్ క్రాఫ్ట్‌భార రహిత స్థితికి సంబంధించిన అంశం?**
1) గురుత్వ త్వరణం 2) శూన్య గురుత్వం
3) ఘర్షణ 4) కేంద్రీయ గురుత్వ త్వరణం

**88. ఎగిరే పక్షికి గల శక్తి**
1) స్థితిజ శక్తి 2) గతిజశక్తి
3) యాంత్రిక శక్తి 4) ఎటువంటి శక్తి ఉండదు

**89. శృంగాలు, ద్రోణులు ఈ తరంగాలలో ఏర్పడతాయి?**
1) తిర్యక్ తరంగాలు 2) అనుదైర్ఘ్య తరంగాలు
3) పురోగామి తరంగాలు 4) స్థిర తరంగాలు

**90. స్థిర తరంగాలకు సంబంధించి సరికాని అంశం ఏది?**
1) ఒకే పౌన: పున్యం 2) ఒకే కంపన పరిమితి
3) అస్పందనాలు, ప్రస్పందనాలు
4) ఏదీకాదు

**91. బిస్మత్ అనేది ఎటువంటి అయస్కాంత పదార్థం**
1) దయా అయస్కాంత పదార్థము
2) పారా అయస్కాంత పదార్థము
3) ఫెర్రో అయస్కాంత పదార్థము
4) పైవన్నియూ

**92. అయస్కాంతాన్ని ఉపయోగించి చికిత్స చేసే విధానము**

1) అయస్కాంత థెరపి 2) మాగ్నటోథెరపి

3) కీమోథెరపి 4) 1 మరియు 2

**93. ఒక బస్సు, కారు ఒకే గతిజ శక్తితో ప్రయాణిస్తున్నపుడు రెండింటిపైన ఒకేసారి ఒకేలా బ్రేక్ వేస్తే**

1) బస్సు ఎక్కువ దూరం కదులుతుంది

2) కారు ఎక్కువ దూరం కదులుతుంది

3) కదిలే దూరం వీటి బరువుపై ఆధారపడి ఉంటుంది

4) కారు, బస్సు రెండు ఒకే దూరం కదులుతాయి

**94. శీతల ప్రదేశాలలో ధర్మామీటర్‌లలో పాదరసం కంటే ఆల్కహాల్‌ను ఎక్కువగా ఉపయోగించుటకు గల కారణం?**

1) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ

2) ఆల్కహాల్ తక్కువ ధరకు దొరుకుతుంది

3) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ

4) ఏదీకాదు

**95. భూమి యొక్క వ్యాసార్థం ఒక శాతం తగ్గింది. ద్రవ్యరాశిలో ఎటువంటి మార్పులేదు. అయిన గురుతత్వరణంలో మార్పు?**

1) తగ్గుతుంది 2) పెరుగుతుంది

3) ఎటువంటి మార్పు వుండదు 4) ఏదీకాదు

**96. గడియారాన్ని పర్వతాల పైకి పోయి చూస్తే**

1) తొందరగా తిరుగుతుంది

2) అతి నెమ్మదిగా తిరుగుతుంది

3) అతి ఏ మాత్రం తేడా లేకుండా పనిచేస్తుంది

4) అదిపనిచేయదు

**97. పైపిపోతున్న లిఫ్ట్ తీగలు తెగి క్రిందికి జారుచున్నపుడు అందులోనున్న వ్యక్తి బరువు?**

1) పెరుగుతుంది 2) తగ్గుతుంది

3) శూన్యం 4) చెప్పలేము

**98. ఈ క్రింది వానిలో బలమైన అయస్కాంతము ఏది?**

1) ఫెర్రో అయస్కాంత పదార్థము

2) పారా అయస్కాంత పదార్థము

3) దయా అయస్కాంత పదార్థము

4) పైవన్నీయూ

**99. దిక్పాతకోణము విలువ**

1) $17^0$ 2) $20^0$

3) $30^0$ 4) $50^0$

**100. అత్యధిక ధ్వని వేగం కలిగిన పదార్థం?**

1) ఇనుము 2) గాజు

3) నీరు 4) ఆల్కహాల్

## ANSWERS

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 3 | 2) 1 | 3) 1 | 4) 3 | 5) 3 | 6) 1 | 7) 1 | 8) 4 | 9) 3 | 10) 1 |
| 11) 3 | 12) 4 | 13) 4 | 14) 2 | 15) 3 | 16) 2 | 17) 2 | 18) 1 | 19) 4 | 20) 1 |
| 21) 3 | 22) 2 | 23) 2 | 24) 3 | 25) 3 | 26) 2 | 27) 3 | 28) 2 | 29) 4 | 30) 4 |
| 31) 2 | 32) 2 | 33) 4 | 34) 2 | 35) 1 | 36) 3 | 37) 1 | 38) 4 | 39) 2 | 40) 4 |
| 41) 3 | 42) 3 | 43) 1 | 44) 3 | 45) 3 | 46) 3 | 47) 4 | 48) 4 | 49) 1 | 50) 1 |
| 51) 2 | 52) 2 | 53) 3 | 54) 3 | 55) 4 | 56) 1 | 57) 2 | 58) 4 | 59) 4 | 60) |
| 61) 2 | 62) 3 | 63) 3 | 64) 1 | 65) 4 | 66) 2 | 67) 1 | 68) 3 | 69) 2 | 70) 3 |
| 71) 4 | 72) 3 | 73) 4 | 74) 3 | 75) 3 | 76) 2 | 77) 4 | 78) 1 | 79) 2 | 80) 2 |
| 81) 4 | 82) 4 | 83) 2 | 84) 3 | 85) 3 | 86) 1 | 87) 2 | 88) 3 | 89) 1 | 90) 4 |
| 91) 1 | 92) 4 | 93) 4 | 94) 1 | 95) 2 | 96) 2 | 97) 1 | 98) 1 | 99) 1 | 100) 1 |

# PHYSICS

# PRACTICE TEST - 2

**1. గబ్బిలాలు వినగలిగే ధ్వనులు**
1) పరశ్రవ్య ధ్వనులు  2) శ్రవ్యధ్వనులు
3) అతి ధ్వనులు  4) పైవేవీకావు

**2. సౌరశక్తికి మూలం**
1) కేంద్రక సంలీనం  2) కేంద్రక విచ్ఛిత్తి
3) ఎ మరియు బి  4) ఏదీకాదు

**3. మానవుడు వినగలిగే ధ్వనులు**
1) శ్రవ్య ధ్వనులు  2) పరశ్రమ ధ్వనులు
3) అతి ధ్వనులు  4) పైవేవీకావు

**4. గాలి చొరబడని ఒక పంజరములో ఒక పక్షి నిలబడి వుంది అపుడు బరువును గుర్తించడం జరిగింది ఈ పంజరంలోని పక్షి ఎగిరిపోగా ఆ పంజరం బరువు?**
1) పెరుగుతుంది  2) తగ్గుతుంది
3) శూన్యం  4) సగం అవుతుంది

**5. సహజ రేడియో ధార్మిక ప్రక్రియ ఈ మూలకం వరకు జరుగుతుంది.**
1) బిస్మత్  2) సీసం
3) యురేనియం  4) థోరియం

**6. సెకన్‌లోలకం యొక్క డోలనావర్తన కాలము?**
1) 1 సెకను  2) 2 సెకన్లు
3) 3 సెకన్లు  4) 1/2 సెకను

**7. సోనార్ పద్ధతిలో ఇమిడియున్న సూత్రం?**
1) ధ్వని వక్రీభవనం  2) ధ్వని పరావర్తనం
3) ధ్వని వ్యతికరణం  4) ఏదీకాదు

**8. సూపర్‌సోనిక్ విమానం యొక్క వేగం?**
1) 330 మీ/సె  2) 5500 మీ/సె
3) 1200 కి.మీ./గం  4) 1200 మీ/సె

**9. గనులలో చేరిన ప్రమాదకర వాయువులను గుర్తించుటలో ఇమిడియున్న ధ్వని సూత్రం?**
1) విస్పందనం  2) స్థాయిత్వం
3) అనునాదం  4) ప్రతిధ్వని

**10. $0^0$ సెం. వద్ద గాలిలో ధ్వని వేగం**
1) శూన్యం  2) 331 మీ/సె
3) 356 మీ/సె  4) 284 మీ/సె

**11. ధ్వనివేగం ఈ అంశాలపై ఆధారపడి ఉండదు?**
1) ఉష్ణోగ్రత  2) సాంద్రత
3) స్థితిస్థాపకత  4) ఏదీకాదు

**12. కీళ్ళనొప్పులు నయం చేయుటలో తోడ్పడే ధ్వనులు**
1) పరశ్రవ్య ధ్వనులు  2) శ్రవ్య ధ్వనులు
3) అతి ధ్వనులు  4) పైవన్నీయూ

**13. మోటారువాహనాలలోని ఈ భాగం పనిచేయకపోతే వాహనం కదలదు**
1) బ్రేక్  2) స్పార్‌ప్లగ్
3) స్పీడోమీటర్  4) గేర్

**14. లిఫ్టులో ప్రయాణిస్తున్న వ్యక్తి యొక్క బరువు అసలు బరువు కంటే తక్కువగా యుండే సందర్భం?**
1) లిఫ్ట్ సమత్వరణంతో పైకిపోతున్నప్పుడు
2) లిఫ్ట్ సమత్వరణంతో కిందికి పోతున్నప్పుడు
3) లిఫ్ట్ స్థిరంగా యున్నప్పుడు  4) పైవేవీకావు

**15. ఒక లోలకం సెకెన్ కాలంలో చేసే డోలనాల సంఖ్య 60 అయిన పౌన:పున్యం**
1) 1  2) 2  3) 1/60  4) 3

**16. రేడియోపై గాజు గ్లాసును ఉంచిన యెడల అది కంపిస్తుంది. దీనికి సంబంధించిన అంశం?**
1) అనునాదం  2) ప్రతిధ్వని
3) ధ్వనివ్యతికరణం  4) ఏదీకాదు

**17. సౌర ఉపరితలము వద్ద ఉష్ణోగ్రత కనుగొనుటకు ఉపయోగించే ఉష్ణమాపకము?**
1) పాదరస థర్మామీటర్  2) క్లినికల్ థర్మామీటర్
3) ఆల్కహాల్ థర్మామీటర్  4) ఆప్టికల్ పైరోమీటర్

**18. క్షణక్షణము ఉష్ణోగ్రతలు మారుతూ ఉంటే దీనిని ఉపయోగించి కనుగొంటారు?**
1) థర్మో ఎలక్ట్రిక్ థర్మామీటర్
2) క్లినికల్ థర్మామీటర్
3) ఆల్కహాల్ థర్మామీటర్  4) ఆప్టికల్ పైరోమీటర్

**19. డాప్లర్ ఫలితాన్ని ఈ తరంగాలలో గమనించవచ్చు?**
1) రేడియో తరంగాలు  2) కాంతి తరంగాలు
3) ధ్వని తరంగాలు  4) పైవన్నియూ

### భౌతికశాస్త్రానికి సంబంధించినవి

| | |
|---|---|
| అకౌస్టిక్స్ | ధ్వని అధ్యయనశాస్త్రం |
| ఆప్టిక్స్ | కాంతి అధ్యయనశాస్త్రం |
| ఆస్ట్రానమి | ఖగోళ అధ్యయనశాస్త్రం |
| ఏరోనాటిక్స్ | విమానాల తయారీకి సంబంధించిన శాస్త్రం |
| సెలినాలజి | చంద్రుని పుట్టుక, స్వభావం, కదలికలపై అధ్యయనం |
| క్రయోజనిక్స్ | చాలా అత్యల్ప ఉష్ణోగ్రత ఉత్పత్తి, నియంత్రణ మొదలగు వాటిపై అధ్యయనం |
| కాస్మోలజి | విశ్వం పుట్టుక, నిర్మాణం, చరిత్రలను తెలిపే శాస్త్రం |
| మెటీరియాలజి | వాతావరణ అధ్యయనశాస్త్రం |
| సిస్మోగ్రఫి | భూకంపాల అధ్యయనశాస్త్రం |
| అస్ట్రోనాటిక్స్ | అంతరిక్షయాన్ని గురించి తెలిపే శాస్త్రం |
| హైడ్రోస్టాటిక్స్ | ద్రవపీడనాన్ని, బలాలను గూర్చి వివరించే శాస్త్రం |

**20.** **వాహనాలలోని కార్బ్యునేటర్ ఈ సూత్రం ఆధారంగా పనిచేస్తుంది?**
1) పాస్కల్ నియమం 2) న్యూటన్ గమననియమము
3) ఆర్కిమెడీస్ సూత్రం 4) బెర్నౌల్ సిద్ధాంతము

**21.** **అయస్కాంత బలరేఖలకు సంబంధించి సరి అయినది**
1) ఉత్తర ధృవము నుండి దక్షిణ ధృవము వైపునకు ప్రయాణిస్తాయి
2) దక్షిణ ధృవము నుండి ఉత్తర ధృవము వైపునకు ప్రయాణిస్తాయి
3) అయస్కాంత బల రేఖలు ఖండించుకోవు
4) 1 మరియు 3

**22.** **అయస్కాంతాన్ని తయారు చేసే పద్ధతి కానిది ఏది?**
1) విద్యుత్ పద్ధతి 2) ప్రేరణ పద్ధతి
3) వేడిచేసి చల్లార్చే పద్ధతి 4) ఏదీకాదు

**23.** **ఘర్షణ**
1) గతిని త్వరణము చేయును
2) కదిలే సమూహమును పూర్తిగా ఆపును
3) గతి వేగమును తగ్గించును
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

**24.** **ఖగోళ శాస్త్రజ్ఞునికి నౌక నుండి ఆకాశం ఈ విధంగా కనిపించును**
1) ఎరుపు 2) నలుపు
3) నీలము 4) తెలుపు

**25.** **భూకంపం యొక్క తీవ్రత ఎక్కువగా ఉండునది**
1) నాభి కేంద్రం 2) అభి కేంద్రం
3) భూమధ్య రేఖ 4) ధృవ బలం

**26.** **మజ్జిగను చిలికినప్పుడు వెన్నను పొందుట అనేది దీనికి సంబంధించినది?**
1) అభికేంద్రబలం 2) అపకేంద్రబలం
3) ఘర్షణ బలం 4) గురుత్వాకర్షణ బలం

**27.** **ఒక బోటు నదిలో నుండి సముద్రంలోకి వెళితే దాని మట్టం**
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) ఎటువంటి మార్పు వుండదు 4) ఏదీకాదు

**28.** **డాప్లర్ ఫలితానికి సంబంధించిన అంశం?**
1) వస్తువేగం, ధ్వనివేగం కంటే ఎక్కువగా ఉండాలి
2) వస్తువేగం, ధ్వనివేగం కంటే తక్కువ ఉండాలి
3) వస్తువేగం, ధ్వనివేగంనకు సమానం
4) పైవేవీ కావు

**29.** **అత్యుత్తమ విద్యుత్ వాహకము?**
1) సిలికాన్ 2) రాగి
3) వెండి 4) అభ్రకము

**30.** **ఈ క్రింది వానిలో విద్యుత్ అర్థ వాహకము ఏది?**
1) సిలికాన్ 2) జెర్మేనియం
3) సిలీనియం 4) పైవన్నీయూ

**31.** **కృత్రిమ రేడియో ధార్మికతను గురించి తెలిజేసినది?**
1) క్యూరీ దంపతులు 2) హెన్రీబెకరల్
3) రూథర్‌ఫర్డ్ 4) జె.జె.థామ్సన్

**32.** **విద్యుత్ వాహకాలలో ఉష్ణోగ్రత పెరిగితే**
1) నిరోధకత పెరిగి వాహకత పెరుగుతుంది
2) నిరోధకత పెరిగి వాహకత తగ్గుతుంది
3) నిరోధకత, వాహకత సమానంగా ఉంటుంది
4) పైవన్నియూ

**33.** **నక్షత్రాల నుండి వచ్చే కాంతి విశ్లేషించుటలో ఇమిడి యున్న ధ్వని సూత్రం?**
1) డాప్లర్ ఫలితం 2) అనునాదం
3) ప్రతిధ్వని 4) స్థాయిత్వం

**34.** **విక్రమ్ సారాభాయ్ అంతరిక్షకేంద్రం ఉన్న ప్రదేశం పేరు?**
1) శ్రీహరికోట 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) పూణె

**35.** **అనుప్రయుక్త ప్రవాహం**
1) వోల్టేజికి 90 డిగ్రీల విలంబంగా ఉండవచ్చును
2) వోల్టేజికి 90 డిగ్రీల లీడ్‌లో ఉండవచ్చును
3) వోల్టేజికి అదే దశలో ఉండవచ్చు
4) వోల్టేజికి 90 డిగ్రీల విలంబంగా గాని 90 డిగ్రీల లీడ్‌లో ఉండవచ్చును

**36.** **రెండు విద్యుత్ బల్బులలో టంగ్‌స్టన్ ఫిలమెంటు ఉంది. ఈ రెంటి నిరోధము వరుసగా r మరియు R (r కంటే R విలువ ఎక్కువ)ఈ రెండు బల్బులు శ్రేణిలో కలిపితే**
1) r నిరోధం ఉన్న బల్బు ఎక్కువ కాంతివంతంగా వెలుగుతుంది
2) R నిరోధం ఉన్న బల్బు ఎక్కువ కాంతివంతంగా వెలుగుతుంది
3) రెండూ ఒకే కాంతితో వెలుగుతాయి
4) ఏదీ ఖచ్చితంగా చెప్పలేము

**37.** **ధ్వని, ప్రతిధ్వని వినడానికి కావలసిన కనీస దూరం?**
1) 30 మీటర్లు 2) 25 మీటర్లు
3) 16.5 మీటర్లు 4) ఏదీకాదు

**38.** **ఈ క్రింది వానిలో ధ్వని లక్షణం కానిదేది?**
1) స్థాయిత్వం 2) తీవ్రత
3) నాదగుణం 4) పైవేవీకావు

**39.** **ధ్వని తీవ్రతకు ప్రమాణం?**
1) హెర్జ్ 2) డెసిబుల్
3) సీమెన్ 4) మీటర్

**40.** **కదులుచూ ఉన్న విమానం నుండి రాయిని విడిస్తే అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికునికి దాని మార్గం?**
1) దీర్ఘవృత్తమార్గం 2) నిట్టనిలువు మార్గంలో క్రిందికి
3) పరావలయ మార్గం 4) వృత్తాకార మార్గం

**41.** **రేడియో గ్రఫీ కోసం సాధారణంగా వీటిని ఉపయోగిస్తారు?**
1) లేజర్ కిరణాలు 2) ఎక్స్ - కిరణాలు
3) గామా కిరణాలు 4) పైవి ఏవీకావు

**42.** **నేరపరిశోధన రంగంలో ఉపయోగించే కిరణాలు**
1) కేథోడ్ కిరణాలు 2) గామా కిరణాలు
3) ఎక్స్-కిరణాలు 4) బీటా కిరణాలు

**43.** **గాజు వక్రీభవన గుణకం ఎంత?**
1) 1 2) 1.3 3) 2.5 4) 1.5

**44. స్థిర ఉష్ణోగ్రత వద్ద ఒక వాయువు యొక్క పీడనానికి ఘన పరిమాణానికి మధ్యగల సంబంధమును వ్యక్తపరిచే నియమము?**

1) పాస్కల్ నియమము 2) బాయిల్ నియమము
3) జౌల్ నియమము 4) ఏదీకాదు

**45. రెండు విద్యుత్ ఆవేశాల మధ్య ఆకర్షణ లేదా వికర్షణ బలానికి, వాటి మధ్య దూరమునకు గల సంబంధాన్ని ఈ నియమము ద్వారా వివరించవచ్చును.**

1) కూలుంబ్ నియమము 2) జౌల్ నియమము
3) కూలుంబ్ విలోమ నియమము 4) ఏదీకాదు

**46. ఇన్సాట్ ఉపగ్రహం యొక్క ఆవర్తన కాలం**

1) 36 గంటలు 2) 12 గంటలు
3) 24 గంటలు 4) చెప్పలేము

**47. సౌండ్ బాక్స్‌లను ఉపయోగించినప్పుడు ధ్వనుల యొక్క తీవ్రత?**

1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) ఏమాత్రమూ మార్పు ఉండదు
4) సంబంధం లేదు

**48. పక్షులు ఎగురటలో ఇమిడి యున్న సూత్రం?**

1) న్యూటన్ మొదటి గమన నియమము
2) న్యూటన్ రెండవ గమననియమము
3) న్యూటన్ మూడవ గమన నియమము
4) ఎ మరియు బి

**49. ఒక లోలకపు గడియారమును భూమిమీద నుండి భూమి చుట్టూ పరిభ్రమిస్తున్న కృత్రిమ ఉపగ్రహంలో ఉంచినట్లయితే?**

1) వేగంగా తిరుగుతుంది 2) నెమ్మదిగా తిరుగుతుంది
3) సమాన కాలాన్ని సూచిస్తుంది
4) పనిచేయకుండా ఆగిపోతుంది

**50. పరమాణు భారం అనగా**

1) ప్రోటాన్‌ల ఎలక్ట్రాన్‌ల సంఖ్య
2) కేంద్రంలోని ప్రోటాన్‌ల,న్యూట్రాన్‌ల సంఖ్య
3) కేంద్రకంలో న్యూట్రాన్‌ల సంఖ్య
4) పరమాణువులోని ప్రోటాన్‌ల సంఖ్య

**51. థర్మామీటర్‌లో సాధారణంగా పాదరసాన్ని ఉపయోగించుటకు గల కారణము?**

1) విశిష్టోష్ణము 2) మంచి ఉష్ణ వాహకము
3) గాజు గోడలకు అంటుకోదు 4) పైవన్నియూ

**52. స్వేచ్ఛా ఎలక్ట్రాన్‌ల ప్రవాహ స్థాయి అధికంగా ఉన్న అంశము?**

1) విద్యుత్ వాహకాలు 2) విద్యుత్ అర్థవాహకాలు
3) విద్యుత్ బంధకాలు 4) ఏదీకాదు

**53. చమురు దీపములందు, చమురు వత్తుల ద్వారా పైకి చేరుటకు కారణము**

1) కాపిలారిటీ ధర్మం 2) పీడనా వ్యత్యాసం
3) స్నిగ్ధతా ధర్మం 4) ఉష్ణోగ్రత వ్యత్యాసం

**54. భూమికి అతి దగ్గరగా భ్రమణం చేయు ఉపగ్రహం ఆవర్తన కాలం**

1) 3000 సెకన్లు 2) 4000 సెకన్లు
3) 5000 సెకన్లు 4) 6000 సెకన్లు

**55. సూర్యరశ్మి వలన సబ్బు పొరలపై కాంతివంతమగు రంగులను కనిపించేలా చేయు దృగ్విషయము?**

1) కాంతి విక్షేపణం 2) వ్యతికరణము
3) సంపూర్ణాంతర పరావర్తనము
4) వివర్తనము

**56. గ్రాఫైట్ అనేది?**

1) విద్యుత్ వాహకము 2) విద్యుత్ బంధకము
3) విద్యుత్ అర్థవాహకము 4) ఏదీకాదు

**57. శీతల ప్రదేశాలలో ఉష్ణోగ్రత కనుగొనడానికి ఈ థర్మామీటర్‌ను ఉపయోగిస్తారు?**

1) పాదరస థర్మామీటర్ 2) క్లినికల్ థర్మామీటర్
3) ఆల్కహాల్ థర్మామీటర్ 4) ఏదీకాదు

**58. ద్రవ్యరాశి లోపం**

1) పరమాణు కేంద్రక ద్రవ్యరాశికి, అందలి కణాల ద్రవ్యరాశి గల బేధం
2) పరమాణు కేంద్రక ద్రవ్యరాశి, పరమాణువులోని ఎలక్ట్రాన్‌ల ద్రవ్యరాశి గల బేధం
3) పరమాణు కేంద్రక ద్రవ్యరాశికి, న్యూట్రాన్‌ల ద్రవ్యరాశికి గల భేధం
4) ఏదీకాదు

**59. అయస్కాంతం యొక్క దక్షిణ ధృవాన్ని కనుగొన్నది.**

1) గిల్బర్ట్ 2) జాన్ స్టోన్
3) జాన్ రోస్ 4) శెకల్టాన్

**60. ఒకే న్యూట్రాన్‌ల సంఖ్య కల్గిన అంశాలు**

1) ఐసోబార్‌లు 2) ఐసోట్రాన్‌లు
3) ఐసోటోపులు 4) ఐసోటోన్‌లు

**61. అయస్కాంతాన్ని గుర్తించుటకు చక్కని పరీక్ష**

1) వికర్షణ 2) ఆకర్షణ
3) సజాతి ధృవాలను ఒకవైపు ఉంచుట
4) సుత్తితో కొట్టుట

**62. పర్వతాలపై ఆహార పదార్థాలను ఉడికించుటకు ఎక్కువ సమయం పడుతుంది. కారణం?**

1) పీడనం తగ్గుట 2) వత్తిడి తగ్గుట
3) ఉష్ణోగ్రత తగ్గుట 4) పీడనం పెరుగుట

**63. ఒక పదార్థం యొక్క ఉష్ణోగ్రతను $1^0C$ పెంచడానికి కావలసిన ఉష్ణరాశిని ఈ విధంగా పిలుస్తారు?**

1) గుప్తోష్ణము 2) విశిష్టోష్ణము
3) బాష్పీభవన గుప్తోష్ణము 4) ఏదీకాదు

**64. అయస్కాంత బలము ధృవాల వద్ద**

1) శూన్యము 2) కనిష్టము
3) గరిష్టము 4) ఏదీకాదు

**65. అయస్కాంత ధృవసత్వానికి ప్రమాణము**

1) ఆంపియర్ మీటర్ 2) వెబర్/మీటర్$^2$
3) ఆంపియర్ / మీటర్$^2$ 4) టెస్‌లా

**66. ఉష్ణ విద్యుత్ ఫలితాన్ని గురించి తెలియజేసింది.**
1) ఫ్లెమింగ్ 2) ఆంపియర్
3) సీబెక్ 4) అయిర్ స్టెడ్

**67. సహజ రేడియో ధార్మికతను గూర్చి మొట్టమొదటగా తెలియజేసినది**
1) క్యూరీ దంపతులు 2) హెన్రీబెకరల్
3) రూథర్‌ఫర్డ్ 4) జె.జె. థామ్సన్

**68. విద్యుత్ బల్బ్‌లో సాధారణంగా నింపే వాయువు?**
1) ఆర్గాన్ 2) హీలియం
3) క్రిప్టాన్ 4) జెవాన్

**69. టెలిఫోన్, టెలిగ్రాఫ్‌లలో ఉపయోగించే ఘటము?**
1) నిర్జలీఘటము 2) వోల్టా ఘటము
3) బైక్రోమేట్ ఘటము 4) లెక్లాంచ్ ఘటము

**70. పారిశ్రామికంగా అధిక మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ఈ ఘటాన్ని ఉపయోగిస్తారు?**
1) నిర్జలీఘటము 2) వోల్టా ఘటము
3) బైక్రోమేట్ ఘటము 4) లెక్లాంచ్ ఘటము

**71. సహజ రేడియో ధార్మికతను గూర్చి మొట్టమొదటగా తెలియచేసినది**
1) కొన్ని మూలకాలు తమంతట తాముగా రేడియో ధార్మిక అంశాలను విడుదల చేసి ఐసోటోపులను ఏర్పరచుట
2) కొన్ని మూలకాలను నైట్రోజన్ వంటి అంశాలతో తాడనం చెందిస్తే అవి రేడియో దార్మితను పొందుట
3) కొన్ని మూలకాలు తమంతట తాముగా విఘటనం చెంది తక్కువ ద్రవ్యరాశి గల మూలకాలుగా మారడమేకాక, రేడియో ధార్మిక అంశాలను విడుదల చేసే ప్రక్రియ
4) ఏదీకాదు

**72. విద్యుత్ కంపటితో వేడెక్కే భాగమమును దీనితో తయారు చేస్తారు?**
1) నిక్రోమ్ తీగ 2) అల్యూమినియం తీగ
3) టంగ్‌స్టన్ 4) రాగితీగ

**73. ఒక ఇనుప ముక్క నీటిలో మునుగుతుంది కాని పాదరసంపై తేలుతుంది కారణం?**
1) ఇనుము యొక్క సాంద్రత పాదరసపు సాంద్రత కంటే తక్కువ మరియు నీటి సాంద్రత కంటే ఎక్కువ
2) ఇనుము యొక్క సాంద్రత పాదరసపు సాంద్రత కంటే తక్కువ మరియు నీటి సాంద్రత కంటే తక్కువ
3) ఇనుము యొక్క సాంద్రత పాదరసపు సాంద్రతకు సమానం కాని నీటి సాంద్రత కంటే ఎక్కువ
4) ఇనుము యొక్క సాంద్రత పాదరసం, నీటి సాంద్రతకు సమానం

**74. శూన్య ప్రదేశం యందు ధ్వనివేగం ఎంత?**
1) 330 మీ/సె 2) 1435 మీ/సె
3) అనంతం 4) శూన్యం

**75. రేడియో ట్యూనింగ్‌లో ఇమిడి యున్న అంశం**
1) ధ్వని పరావర్తనం 2) అనునాదం
3) ప్రతిధ్వని 4) ధ్వని తీవ్రత

**76. విద్యుత్ అయస్కాంత పద్ధతిలో అయస్కాంతాన్ని తయారు చేసేటప్పుడు ఎటువంటి విద్యుత్‌ను ఉపయోగిస్తారు.**
1) ఏకముఖ విద్యుత్ 2) ఏకాంతర విద్యుత్
3) స్థావర విద్యుత్ 4) ఏదీకాదు

**77. ఈ క్రింది వానిలో సరికాని అంశమేది?**
1) స్త్రీ స్వరం యొక్క స్థాయిత్వం పురుషుడి స్వరం స్థాయిత్వం కంటే తక్కువగా ఉంటుంది
2) స్త్రీ స్వరం యొక్క స్థాయిత్వం పురుషుడి స్వరం స్థాయిత్వం కంటే ఎక్కువగా ఉంటుంది
3) స్త్రీ స్వరం యొక్క స్థాయిత్వం పురుషుడి స్వరం యొక్క స్థాయిత్వానికి సమానం
4) ఏదీకాదు

**78. అయస్కాంతము యొక్క ఉత్తర దక్షిణ ధృవాలను కలుపుతూ గీయబడిన ఊహారేఖ?**
1) అయస్కాంత లంబరేఖ 2) అయస్కాంత బలరేఖ
3) అయస్కాంత అక్షీయ రేఖ 4) అయస్కాంత మధ్యగత రేఖ

**79. భారమితిలో పాదరసం మట్టం ఆకస్మాత్తుగా పడిపోతే అది దేనికి సూచన**
1) తుఫాన్ 2) వర్షపాతం
3) నిలకడైన వాతావరణం 4) ఏదీకాదు

**80. ప్రేక్షకపు మార్గం మీద వేగం మరియు త్వరణం**
1) రెండునూ సమాంతరంగా ఉండును

## వివిధ రేఖలు - తెలిపే అంశాలు

| | రేఖలు | తెలిపే అంశం |
|---|---|---|
| 1. | ఐసోథెర్మ్స్ | ఉష్ణోగ్రత (సగటు వేసవి ఉష్ణోగ్రత) |
| 2. | ఐసల్లోబార్ | వాతావరణ పీడనంలో మార్పు |
| 3. | ఐసోబాత్ | సముద్రపు లోతు |
| 4. | ఐసోబార్స్ | వాతావరణ పీడనం |
| 5. | ఐసోటాచ్ | పవన వేగం |
| 6. | ఐసోక్రైమ్ | సగటు శీతాకాల ఉష్ణోగ్రత |
| 7. | ఐసోహెల్ | సూర్యరశ్మికాలం |
| 8. | ఐసోజియోథెర్మ్స్ | భూమి లోతు వద్ద ఉష్ణోగ్రత |
| 9. | ఐసోబియోథెర్మ్స్ | భూమి పొరలలో ఉష్ణోగ్రత |
| 10. | ఐసోహైట్స్ | వర్షపాతం |
| 11. | ఐసోహైప్స్ | సముద్ర మట్టం నుంచి ఎత్తు |
| 12. | ఐసోనెఫ్ | మేఘాలు |
| 13. | ఐసోనిప్ | మంచు కురిసే ప్రాంతాలు |
| 14. | ఐసోహలైన్ | లవణ శాతం |
| 15. | ఐసో సెసిమల్స్ | భూకంప తీవ్రత |
| 16. | హోమో సెసిమల్స్ | ఒకే సమయంలో భూకంపం సంభవించిన ప్రాంతాలు |
| 17. | ఐసోబ్రాంట్స్ | ఒకే సమయంలో పిడుగులు పడిన ప్రాంతాలు |

2) ప్రతి సమాంతరంగా ఉండును
3) ఒకదానికొకటి 45 డిగ్రీలు వాలుగా ఉండును
4) ఒకదానికొకటి లంబంగా ఉండును

**81. ప్రకటనా గుర్తులకు ఉపయోగించే బల్బులో సాధారణంగా ఈ వాయువును నింపుతారు?**
1) హీలియం 2) ఆర్గానం
3) నియాన్ 4) గ్జినాన్

**82. విద్యుత్ ఘటాల్లో సాధారణంగా ఉపయోగించే ఆమ్లము?**
1) సల్ఫ్యూరిక్ ఆమ్లము 2) నత్రికామ్లము
3) హైడ్రోక్లోరిక్ ఆమ్లము 4) ఆక్సాలిక్ ఆమ్లము

**83. వ్యాసార్థమైన "r" తోటి ఒక గుండ్రని వాహకపు వంపులో స్థిరమైన ప్రవాహం i ఉన్నది. దీని సమతలం ఒక అయస్కాంత క్షేత్రమునకు (B) లంబంగా ఉంచబడినది. ఈ వాహకపు వంపు మీద సక్రియ అయస్కాంత బలము?**
1) i r B 2) $2\pi$ i r B
3) i r B 4) 0

**84. ఒక లోలకపు గడియారంను భూమధ్యరేఖ నుండి ధృవాల వద్దకు తీసుకొనిపోతే**
1) నెమ్మదిగా తిరుగుతుంది
2) వేగంగా తిరుగుతుంది
3) సమాన కాలాన్ని సూచిస్తుంది
4) ఏదీకాదు

**85. మేఘములు వాతావరణంలో తేలియాడుటకు గల కారణం?**
1) అధిక పీడనం 2) తక్కువ తలతన్యత
3) తక్కువ సాంద్రత 4) తక్కువ పీడనం

**86. అయస్కాంతమును క్షితిజ సమాంతరంగా రెండు సమాన ముక్కలుగా చేస్తే దాని యొక్క అయస్కాంత భ్రామకము అసలు దానిలో ..................**
1) సగము 2) 1/4
3) 1/8 4) సమానము

**87. పరమాణు కేంద్రకంలో ఉండే కణాలు?**
1) ప్రోటాన్ 2) న్యూట్రాన్
3) ఎలక్ట్రాన్ 4) 1 మరియు 2

**88. న్యూట్రాన్‌ల ఆవేశం**
1) ధనావేశం 2) ఋణావేశం
3) తటస్థం 4) ఏదీకాదు

**89. న్యూట్రాన్‌ను కనుగొన్నది**
1) చాడ్విక్ 2) రూథర్‌ఫర్డ్
3) జె.జె. థామ్సన్ 4) జాన్‌స్టోన్

**90. ఉష్ణోగ్రతను మాపనము చేసే మానము?**
1) సెల్సియస్ 2) కెల్విన్
3) ఫారన్‌హీట్ 4) పైవన్నియూ

**91. ఉష్ణోగ్రతను సెల్సియస్ మానములో ఇచ్చి, ఫారన్‌హీట్ మానములోకి మార్చుమంటే సూత్రము?**
1) F = (C x 9/5) + 32 2) F = (C-32) x 5/9
3) F = (C - 32) x 9/5 4) F = C + 273

**92. క్లినికల్ ధర్మామీటర్ సాధారణంగా రీడింగ్ ఈ మానంలో ఉంటాయి?**
1) సెల్సియస్ 2) కెల్విన్
3) ఫారన్‌హీట్ 4) పైవన్నియూ

**93. జడత్వము ఈ క్రింది వానిలో దేని ధర్మము**
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘన పరిమాణం

**94. న్యూట్రాన్‌కు సంబంధించిన అంశం?**
1) వాయువులను అయనీకరణం తక్కువగా చెందిస్తాయి
2) హైడ్రోజన్ పరమాణువులలో వుండవు
3) దీని ద్రవ్యరాశి ప్రోటాన్ ద్రవ్యరాశికి సమానం
4) పైవన్నియు

**95. ఒక రేడియో ధార్మిక పదార్థం ఖ-కణాన్ని విడుదల చేసే**
1) పరమాణు సంఖ్య 4 తగ్గుతుంది, పరమాణు భారం 2 తగ్గుతుంది
2) పరమాణు సంఖ్య 2 తగ్గుతుంది. పరమాణు భారం 4 తగ్గుతుంది
3) పరమాణు సంఖ్య 2 పెరుగుతుంది. పరమాణు భారం 4 పెరుగుతుంది
4) పరమాణు సంఖ్య పరమాణు భారం మారదు

**96. ఈ క్రిందివానిలో టీ చాలా సులభంగా ఎందులో చల్లబడును**
1) గాజు కప్పు 2) లోహపు కప్పు
3) మట్టి కప్పు 4) పింగాణి కప్పు

**97. ఒక వస్తువు ద్రవ్యవేగంలో పెరుగుదల 100 శాతం ఉంటే దాని గతిశక్తిలో పెరుగుదల**
1) 300 శాతం 2) 200 శాతం
3) 100 శాతం 4) 50 శాతం

**98. నీటిపై తేలియాడు నూనె రంగును కలిగియున్నట్లు కనింపించునది**
1) కాంతి వ్యతికరణం వలన
2) కాంతి వివర్తనము వలన
3) కాంతి వక్రీకరణం వలన
4) కాంతి పరావర్తనం వల్ల

**99. విచలనము నందు కోణం తక్కువగా ఉండునది**
1) నీలలోహిత రంగు 2) ఎరుపు రంగు
3) పసుపుపచ్చ రంగు 4) నీలి రంగు

**100. టెలివిజన్ సంకేతాలు ఒక నియమిత దూరం నుంచి అందకుండుటకు కారణం**
1) సంకేతాలు బలహీనంగా ఉండుట
2) బలహీన ఆంటెన్నా వలన
3) సంకేతాలు గాలిలో కలసిపోవుట వలన
4) భూమి పంపుగా ఉండుట వలన

## ANSWERS

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 3 | 2) 1 | 3) 1 | 4) 3 | 5) 2 | 6) 2 | 7) 2 | 8) 4 | 9) 1 | 10) 2 |
| 11) 4 | 12) 3 | 13) 2 | 14) 1 | 15) 1 | 16) 1 | 17) 4 | 18) 1 | 19) 4 | 20) 4 |
| 21) 4 | 22) 4 | 23) 3 | 24) 2 | 25) 2 | 26) 1 | 27) 1 | 28) 1 | 29) 3 | 30) 4 |
| 31) 1 | 32) 2 | 33) 1 | 34) 3 | 35) 1 | 36) 3 | 37) 3 | 38) 4 | 39) 2 | 40) 2 |
| 41) 2 | 42) 3 | 43) 4 | 44) 2 | 45) 1 | 46) 3 | 47) 1 | 48) 3 | 49) 4 | 50) 2 |
| 51) 4 | 52) 1 | 53) 1 | 54) 3 | 55) 3 | 56) 1 | 57) 3 | 58) 1 | 59) 4 | 60) 4 |
| 61) 1 | 62) 1 | 63) 2 | 64) 3 | 65) 1 | 66) 3 | 67) 2 | 68) 1 | 69) 4 | 70) 3 |
| 71) 3 | 72) 1 | 73) 1 | 74) 1 | 75) 2 | 76) 1 | 77) 2 | 78) 3 | 79) 1 | 80) 4 |
| 81) 1 | 82) 1 | 83) 3 | 84) 2 | 85) 3 | 86) 1 | 87) 4 | 88) 3 | 89) 1 | 90) 4 |
| 91) 1 | 92) 3 | 93) 3 | 94) 4 | 95) 2 | 96) 2 | 97) 1 | 98) 1 | 99) 2 | 100) 4 |

# PHYSICS PRACTICE TEST - 3

**1. యంత్ర భాగాల మధ్య ఘర్షణ, సిద్ధాంతపరంగా ఎక్కువగా తగ్గించేది.**
1) ఘన పదార్థం 2) ద్రవ పదార్థం
3) వాయువు 4) గ్రీజు

**2. ఆస్టిగ్మాటిజంను అను దృష్టి లోపాన్ని సవరించుటకు ఉపయోగించేది**
1) రెండు దృక్పరిధులు గల కటకములు
2) స్థూపాకార కటకములు
3) కుంభాకార-గోళాకార కటకములు
4) కంభాకార కటకములు

**3. క్రింది వాటిలో శ్రేష్ఠమైన అణు ఇంధనం**
1) యురేనియం 238 2) ప్లూటోనియం 239
3) నెప్ట్యూనియం 4) థోరియం 236

**4. ఒకే పరమాణు సంఖ్యను కల్గి వేరువేరు ద్రవ్యరాశి సంఖ్య గల మూలకాలు?**
1) ఐసోబార్‌లు 2) ఐసోటోపులు
3) ఐసోటోప్‌లు 4) ఐసోట్రాన్‌లు

**5. నీటి తొట్టిలో నిండుగా నీటిని తీసుకొని దానిలోని మంచు ముక్కను ఉంచిన ఎడల అది కరిగితే మచ్చు తొట్టిలో నీటి పరిమాణము?**
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మారదు 4) సంబంధం లేదు

**6. పళ్ళెములో కర్పూరాన్ని ఉంచితే ఆవిరి అగుట అనేది దీనికి ఉదాహరణ?**
1) వ్యాపనము 2) బాష్పీభవనము
3) ఉత్పతనము 4) సాంద్రీకరణము

**7. సెంటును స్ప్రే చేస్తే అది గది అంతా వ్యాపిస్తుంది. దీనికి ఉదాహరణ?**
1) వ్యాపనము 2) బాష్పీభవనము
3) ఉత్పతనము 4) సాంద్రీకరణము

**8. శిలాజాల కాలనిర్ణయానికి ఉపయోగించే ఐసోటోప్ ఈ మూలకానికి చెందినది?**
1) కోబాల్ట్ 2) సీసం
3) సిలికాన్ 4) కార్బన్

**9. వాయువుల విద్యుద్వాహకతను అధ్యయనం చేసేందుకు శాస్త్రవేత్తలు అభివృద్ధిపరిచిన పరికరం?**
1) కూలిడ్జ్ నాళం 2) ఉత్సరనాళం
3) కేథోడ్ నాళం 4) ఏదీకాదు

**10. ధ్రువ ప్రాంతాల్లో నీరు మంచుగా మారినప్పటికీ జలచరాలు బతకడానికి కారణం.**
1) నీటి ఏకరీతి వ్యాకోచం 2) నీటి ఏకరీతి సంకోచం
3) నీటి అసంగత వ్యాకోచం 4) నీటి అసంగత సంకోచం

**11. డైనోసార్ అస్థిపంజర వయసును తోలుసుకోవడానికి దానిలో ఉన్న ఏ మూలకం ఉపయోగపడుతుంది.**
1) కార్బన్-12 2) కార్బన్-14
3) యురేనియం-235 4) సోడియం - 23

**12. కాస్మిక్ కిరణాలనేవి?**
1) న్యూక్లియర్ రియాక్టర్లలో ఉత్పత్తి అవుతాయి
2) కూలిడ్జ్ నాళంలో ఉత్పత్తి అవుతాయి
3) కేథోడ్ కిరణ నాళంలో ఉత్పత్తి అవుతాయి
4) పైవేవీకావు

**13. ఒకవైపు మాత్రమే మూసివేయబడిన గొట్టం దిగువ ఇవ్వబడిన విధంగా పని చేయును.**
1) అన్ని హరాత్మకములతో
2) సరి సంఖ్య అయిన హరాత్మకములతో
3) బేసి సంఖ్య అయిన హరాత్మకములతో
4) పై ఏ హరాత్మకములు కావు

**14. హీలియం వాయువు ద్రవస్థితిలో ఉండే ఉష్ణోగ్రత**
1) $-269^0$C 2) $-77^0$C
3) $-196^0$C 4) $-40^0$C

**15. ట్యూబ్‌లైట్లలో స్టార్టర్ దీనిగా పనిచేస్తుంది?**
1) కండెన్సర్ 2) ట్రాన్స్‌ఫార్మర్
3) 1 మరియు 2 4) ఏదీకాదు

**16. హై వోల్టేజిని లో వోల్టేజిగాను, లో వోల్టేజిని హై వోల్టేజిగాను మార్చే విద్యుత్ సాధనము?**
1) కండెన్సర్ 2) ట్రాన్స్‌పార్మర్
3) ఎ మరియు బి 4) ఏదీకాదు

**17. ప్రెషర్‌కుక్కర్ వంట చేసే సమయాన్ని తగ్గిస్తుంది ఎలా?**
1) వేడి సమంగా విభజించబడుట వల్ల
2) అత్యధిక ఉష్ణోగ్రత ఆహారం బరుచుట వల్ల
3) కుక్కర్‌లో మరిగే స్థితి అధికంగా ఉండుట వల్ల
4) స్టవ్ మంట పెద్దదిగా చేయుట వల్ల

**18. విశ్వాంతర ధూళి అంటే ఏమిటి?**
1) చంద్రునిపై కనిపించే పదార్థం
2) సూర్యుని వల్ల జనించిన ధూళి
3) రోదసీ నిండా వ్యాపించిన చిన్న చిన్న పదార్థం ముక్కలు
4) నక్షత్రరాశుల్లో ధూళి

**19. పాథో మీటర్ దేనిని కొలిచే సాధనం**
1) ధ్వని ప్రయాణ కాలం 2) ధ్వని తీవ్రత
3) సముద్రాల లోతు 4) ధ్వనితరంగ ప్రవాహం

**20. నాటికల్ కొలత దేన్ని కొలవడానికి ఉపయోగిస్తారు?**
1) సముద్రాల ఉపరితల దూరాన్ని
2) సముద్రాల లోతును

3) నదులు, సముద్రాల ఉపరితల దూరాన్ని

4) నదులు, సముద్రాల లోతును

**21. ప్రోటాన్‌కు సంబంధించి సరైన అంశం**

1) దీని ద్రవ్యరాశి ఎలక్ట్రాన్ ద్రవ్యరాశి కంటే 1837 రెట్లు ఉంటుంది

2) ఇవి విద్యుత్ క్షేత్రంలో ఋణధృవం వైపు అపవర్తనం చెందుతాయి

3) దీని ఆవేశం ఎలక్ట్రాన్ ఆవేశానికి సమానం గాని ధనావేశాన్ని కల్గి ఉంటుంది

4) పైవన్నియు

**22. ఒక పదార్థం ఉష్ణోగ్రత శూన్యమైన**

1) గతిజశక్తి శూన్యం అవుతుంది

2) ఎలక్ట్రాన్‌ల వేగం రెట్టింపు అవుతుంది

3) అణువులు చలన రహితం అవుతాయి

4) కేంద్రకం శూన్యం కాదు కాని కనిష్ఠంగా యుంటుంది

**23. ఈ క్రింది వానిలో సరికాని అంశంను గుర్తించుము?**

1) ప్రోటాన్ ధనావేశంను కల్గి ఎలక్ట్రాన్ ద్రవ్యరాశికి 1837 రెట్లు ఉంటుంది

2) ప్రోటాన్, న్యూట్రాన్‌లను న్యూక్లియాన్స్ అని అంటారు

3) పరమాణు కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్‌లు నిర్దిష్ట కక్ష్యలో పరిభ్రమిస్తాయి

4) ఎలక్ట్రాన్ ఋణావేశంను కల్గియుండి హైడ్రోజన్ పరమాణు భారంతో సమాన భారాన్ని కల్గి ఉంటుంది

**24. నీటికి గల విశిష్ట ధర్మము?**

1) అసంగత వ్యాకోచము 2) ద్రవీభవన వ్యాకోచము

3) విశిష్ట వ్యాకోచము 4) ఏదీకాదు

**25. శీతల ప్రదేశాలలో నీటి పైపులు పగిలిపోవుటకు గల కారణము?**

1) నీరు ఎక్కువ ఘనీభవించుట

2) నీటి అసంగత వ్యాకోచము

3) నీరు తక్కువ ఘనీభవించుట 4) ఏదీకాదు

**26. దిక్సూచి ఉత్తర దక్షిణ దిశలనే ఎందుకు చూపుతుంది?**

1) భూమి ఒక అయస్కాంతం కాబట్టి

2) ఉత్తరధ్రువం భూ దక్షిణ ధ్రువంతో ఆకర్షితమవడం

3) దిక్సూచి దక్షిణ ధ్రువం భూ ఉత్తర ధ్రువంతో ఆకర్షితమవడంవల్ల

4) పైవన్నీ

**27. 'పిడుగు' పడటానికి కారణం.**

1) స్థిర విద్యుత్ ప్రేరణ 2) స్థిర అయస్కాంత ప్రేరణ

3) స్థిర విద్యుదయస్కాంత ప్రేరణ

4) భూ అయస్కాంత ఆకర్షణ

**28. ఏదైనా ఒక వలయం గుండా లేదా తీగ గుండా ప్రవహించే విద్యుత్‌ను మాపనము చేసే పరికరము?**

1) గాల్వానామీటర్ 2) వోల్టామీటర్

3) అమ్మీటర్ 4) గాల్వనోస్కోప్

| ప్రాథమిక రాశులు – ప్రమాణాలు | | |
|---|---|---|
| ప్రాథమిక భౌతిక రాశి | ప్రమాణం | సంకేతం |
| పొడవు | మీటరు | m |
| ద్రవ్యరాశి | కిలోగ్రాము | kg |
| కాలం | సెకన్ | s |
| విద్యుత్ ప్రవాహం | ఆంపియర్ | a |
| ఉష్ణగతిక ఉష్ణోగ్రత | కెల్విన్ | k |
| కాంతి తీవ్రత | కేండిలా | cd |
| పదార్థ రాశి | మోల్ | mol |
| **భౌతిక రాశి** | **S.I.లో ఉత్పన్న ప్రమాణం** | **సంకేతం** |
| బలం | న్యూటన్ | N |
| శక్తి | జౌల్ | J |
| సామర్థ్యం | వాట్ | W |
| పీడనం | పాస్కల్ | Pa |
| పౌన:పున్యం | హెర్జ్ | Hz |
| విద్యుత్ పొటెన్షియల్ | వోల్ట్ | V |
| ఆవేశం | కూలుంబ్ | C |
| కెపాసిటెన్సీ | ఫారడ్ | F |
| అయస్కాంతఅభివాహం | వెబర్ | Wb |
| ప్రేరణ | హెన్రీ | H |
| అయస్కాంత ప్రేరణ | టెస్లా | T |
| కాంతిఅభివాహం | ల్యుమెన్ | L |

**29. విద్యుత్ చాలక బలానికి ప్రమాణము?**

1) ఆంపియర్ 2) వోల్ట్

3) ల్యూమెన్ 4) సిమెన్

**30. ఆదర్శ వోల్టా మీటర్ యొక్క నిరోధము?**

1) అనంతము 2) శూన్యము

3) కనిష్టము 4) గరిష్ఠము

**31. ఆల్‌బర్ట్ ఇన్‌స్టీన్‌కి దేనిమీద కృషి చేసినందుకు నోబెల్ బహుమతి ప్రదానం చేయబడినది**

1) విశేష సాపేక్ష సిద్ధాంతం 2) ఫోటో విద్యుత్ ఫలితం

3) అణుబాంబు ఆవిష్కరణ 4) క్షిపణి ఆవిష్కరణ

**32. రెండు క్రమానుసార బిందువుల మధ్య దూరం ఒకే దశలో ఉన్న యెడల దానిని**

1) పౌన:పున్యం 2) కంపన పరిమితి

3) కాంతి తీవ్రత 4) తరంగ దైర్ఘ్యము

**33. గాజు పలకలో ఉన్న పగులును వంకరగా చూసినచో కింది విధంగా కనిపిస్తుంది.**

1) వెండి లాగ 2) పచ్చగా

3) నల్లగా 4) వర్ణమయంగా

**34. ఒక విమానం ధ్వనివేగంతో ప్రయాణిస్తుంది. అయితే దాని వేగం 'మ్యాక్' సంఖ్యల్లో**

